# ముఖ్యమంత్రి కార్యాలయము

## తెలంగాణ ప్రభుత్వం

పత్రికా ప్రకటన–2 4, డిసెంబరు, 2014

హైదరాబాద్ నగరానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించడానికి ఈ నెల 9న అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. నగరంంలోని మురికి వాడల్లో నివసిస్తున్న వారికి మెరుగైన ఆవాసాలు కల్పించడం, హుస్సేన్‌సాగర్ ప్రక్షాళన, వినాయక్ సాగర్ నిర్మాణం, నగరానికి సంబంధించిన మరిన్ని అంశాలు ఈ సమావేశంలో చర్చించాలని నిర్ణయించారు. అన్ని రాజకీయ పార్టీల అధ్యక్షులు, శాసనసభ, శాసనమండలి పార్టీ నాయకులను ఈ సమావేశానికి ఆహ్వానించనున్నారు. వారి అభిప్రాయాలు తీసుకున్న తరువాత వివిధ అంశాలకు సంబంధించి కార్యాచరణ రూపొందించనున్నారు.

---

సిపిఆర్ఓ టు సిఎం